# ప్రతిస్పందనలు

1. విద్యార్థి పేరు :- B. Devi
2. తరగతి :- 10వ తరగతి
3. రోల్ నెం. :- 14
4. తేది :- 23.8.16
5. మార్కుల వివరాలు :-

| వార్తా శీర్షిక | వార్తా వివరాలు | వార్త విశ్లేషణ | మొత్తం మార్కులు | గ్రేడు |
|---|---|---|---|---|
| | | | | |

వార్తాశీర్షిక :- హిరోషిమాపై దాడికి 71 ఏళ్లు

వార్తా వివరాలు :-

## హిరోషిమాపై దాడికి 71 ఏళ్లు

టోక్యో: జపాన్‌లోని హిరోషిమాపై అణు బాంబుతో దాడి జరిగి 71 ఏళ్లైన సందర్భంగా అప్పటి విషాదకరమైన ఘటనను ప్రజలు గుర్తుచేసుకున్నారు. 1945 ఆగస్టు 6వ తేదీ ఉదయం 8.15 నిమిషాలకు బి-29 యుద్ధ విమానం ద్వారా అమెరికా అణు బాంబును జారవిడిచింది. ఈ అణు బాంబు సృష్టించిన బీభత్సానికి వేలాది మంది జపాన్ వాసులు ప్రాణాలు విడిచారు. అప్పటి దుర్ఘటనను స్మరించుకుంటూ ఏర్పాటు చేసిన సంతాప కార్యక్రమానికి జపాన్ ప్రధాని షింజో అబేతో పాటు సుమారు 50 వేల మంది ప్రజలు, 90 దేశాల ప్రతినిధులు హాజరయ్యారు. సరిగ్గా బాంబు జారవిడిచిన సమయంలో ఒక నిమిషం పాటు మౌనం పాటించారు. శాంతి ఒప్పందం కోసం అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా ఇటీవల జపాన్‌లో పర్యటించినప్పుడు హిరోషిమా మృతులకు సంతాపం తెలిపిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

**వార్తా విశ్లేషణ** :- జపాన్‌లోని హిరోషిమా అనే నగరం మీద అమెరికా అణుబాంబు వేసింది. ఈ బాంబు వేసి ఇప్పటికి 71 సంవత్సరాలు అయ్యింది. 1945 ఆగస్ట్ 6వ తేదీన ఉదయం 8.15 నిమిషాలకు బి-29 యుద్ధ విమానం ద్వారా అమెరికా అణుబాంబును వేసింది. ఈ బాంబులు పేర్లు లిటిల్‌బాయ్, ఫ్యాట్‌మాన్. ఈ బాంబు ప్రయోగం వలన 2,46,000 మంది పౌరులు మరణించారు. అప్పటి దుర్ఘటనను స్మరించుకుంటూ ఏర్పాటు చేసిన సంతాప కార్యక్రమానికి జపాన్ ప్రధానమంత్రి షింజో అబెతో పాటు 50 వేల మంది ప్రజలు 90 దేశాల ప్రతినిధులు హాజరయ్యారు. శాంతి ఒప్పందం కోసం అమెరికా అధ్యక్షుడు అయిన బరాక్ ఒబామా ఇటీవల జపాన్‌లో పర్యటించినప్పుడు హిరోషిమా మృతులకు సంతాపం తెలిపిన విషయం.

**నష్టాలు**

1) అణుబాంబు ప్రయోగం వలన ఇప్పటికీ ఆ ప్రదేశంలో మొక్కలు మొలవలేదు.
2) ఈ అణుబాంబు ప్రభావం వలన ల్యూకేమియా, క్యాన్సర్ వంటి వ్యాధులు వచ్చాయి.
3) అనేక మంది కాలిన గాయాలతో రేడియేషన్‌తో అనేక బాధలు పడ్డారు,